GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM * HYDERABAD * BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం

విశాఖపట్నం

# ఔషధ రంగంలో స్టార్టప్‌లకు అవకాశం

నూతన ఔషధాలను తయారుచేయడానికి, పరిశోధనలు చేపట్టడానికి, ఔషధాల డిజైనింగ్ రంగంలో పెట్టుబడులకు భారతప్రభుత్వ స్టార్టప్ ఇండియా కార్యక్రమం దోహదపడుతుందని బయోనెస్ట్ సిఇఓ డాక్టర్ శ్రీధర్ ఆర్. ఓలేటి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలోని బయోటెక్నాలజి, రసాయన శాస్త్ర విభాగాలు సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన “రేషనల్ డిజైన్ ఆఫ్ ఇన్‌హిబిటర్స్ ఇన్ కేన్సర్” వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఔషధ రంగంలో కేడ్ పరిజ్ఞానంద్వారా మందులను డిజైనింగ్ చేయడంవల్ల త్వరితగతిన ఔషధ ఉత్పత్తి సాధ్యపడుతుందన్నారు. ప్రస్తుతం దేశంలోని ఔషధ పరిశ్రమలలో కేడ్ పరిజ్ఞానం విరివిగా ఉపయోగిస్తున్నారని దీనిపై పీజి స్థాయిలో విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ ఆర్. ఓలేటిని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్. ప్రసాదరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్. పోతరాజు సన్మానించారు. కార్యక్రమానికి గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. లక్ష్మిప్రసాద్ అధ్యక్షత వహించగా బయోటెక్నాలజి విభాగం అధిపతి ప్రొఫెసర్ కాశిమ్‌బీబి, రసాయన శాస్త్ర విభాగం అధిపతి జి.వి.ఆర్. శర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

**తేది: 16-3-2018,**
**విశాఖపట్నం.**

ఎన్.వి.నరసింహం
పత్రికా సంబంధాల అధికారి